# 3 గంటల కరెంటు అన్నోళ్లకు బుద్ధి చెప్పాలి

ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, కట్టంగూర్ మండలాల్లో విస్తృత ప్రచారం



కట్టంగూర్: రామచంద్రపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పక్కన ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

కట్టంగూర్, నవంబర్ 2 : సాగుకు 3 గంటల కరెంటు చాలు అన్న కాంగ్రెస్ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని అయిటిపాముల, రామచంద్రపురం గ్రామాల్లో గురువారం రాత్రి నిర్వహించిన ఇంటింటికీ ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతి పక్షాలకు గుణపాఠం తప్పదన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ గెలుపు ఎవరు ఆపలేరన్నారు. నిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మూడోసారి ముచ్చటగా గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని తెలిపారు. అయిటిపాముల లిఫ్ట్ పూర్తి చేసి మూడు మండలాల రైతాంగానికి సాగునీరందించడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్ట మల్లికార్జున్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చెరుకు సుధాకర్, చింతల సోమన్న జడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడు కొండలు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ఎంపీటీసీలు నలమాద వీరమ్మాసైదులు, బెల్లి మహాలక్ష్మీసుధాకర్, సర్పంచ్ సూరారపు ప్రియాంక, గ్రామశాఖ అధ్యక్షుడు చౌగోని నాగరాజు, నీలం గణేశ్ పాల్గొన్నారు.

### అభివృద్ధి నిరోధకులను ఓడించాలి

నార్కట్‌పల్లి : త్వరలో జరగనున్న ఎన్నికల్లో అభివృద్ధి నిరోధకులను ఓడించాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని గోపలాయపల్లి, ఏనుగులదోరి, చౌడంపల్లి గ్రామాల్లో గురువారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో, కోలాటాల మధ్య స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని మహిళలు, యువకులు, వృద్ధులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు వచ్చాయి ఎలాగైనా అధికారంలోకి రావాలని ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలతో గ్రామాల మీద పడ్డారని వారిని నమ్మవద్దని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి జరుగాలని తాను పార్టీ మారానని ఇప్పటివరకు ఎంతో అభివృద్ధి చేశానని మరోసారి ఆశీర్వదిస్తే పూర్తిగా అభివృద్ధి చేసి తీరుతానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్ట మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ యానాల అశోక్ రెడ్డి, సర్పంచులు గోసుల భద్రాచలం, మహేశ్వరం సతీశ్, దుబ్బ రవి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి చేరికలు

నార్కట్‌పల్లి : మండలంలోని ఏనుగులదోరి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనవెంట ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ మహేశ్వరం సతీశ్ ఉన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు



కాంగ్రెస్ మహిళా నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీటీసీ ధనలక్ష్మీనగేశ్‌గౌడ్

నకిరేకల్, నవంబర్ 2: మండలంలోని నోముల గ్రామానికి చెందిన 50 కాంగ్రెస్ కుటుంబాలు నకిరేకల్ జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆమె గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను చూసి స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో మహిళా నాయకులు గద్దెల కళ్యాణి, మాచర్ల సుకన్య, మాచర్ల సైదమ్మ, మాచర్ల రాములమ్మ, ఎర్ర సునీత, మాచర్ల ప్రభావతి, సుక్క సుమలత, గ్యార లక్ష్మి, గ్యార నాగమ్మ, గ్యార ముత్తమ్మ, మాచర్ల రాములమ్మ, కొమెరా ప్రియ, నాగిళ్ల రూజినమ్మ, మాచర్ల సంధ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఖాసీం, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గుండగోని జంగయ్య, ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు ఆలకుంట్ల సైదులు, మాజీ సర్పంచ్ భీమనబోయిన వెంకన్న, నాయకులు వెల్మకంటి జానయ్య, ప్రేమ్‌సాగర్, భూపతి శ్రీనివాస్, రాచకొండ గోపి పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియకు సర్వం సన్నద్ధం



నకిరేకల్‌లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయం

నకిరేకల్, నవంబర్ 2 : ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నకిరేకల్ నియోజకవర్గంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియకు అధికారులు సర్వం సన్నద్ధం చేశారు. కార్యాలయం చుట్టూ 100 మీటర్ల పరిధిలో బారికేడ్లు ఏర్పాటుచేశారు. నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా 305 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. నకిరేకల్ నియోజకవర్గంలో కేతేపల్లి మండలం కొర్లపహాడ్, చిట్యాల మండలం వట్టిమర్తి, నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు వద్ద మూడు చెక్‌పోస్టులను ఏర్పాటుచేశారు.

### 29 రూట్లు..35 సెక్టార్ అధికారులు

ఆయా సెగ్మెంట్లలో పోలింగ్ కేంద్రాల ఆధారంగా సిబ్బందిని, ఎన్నికల సామాగ్రిని సురక్షితంగా చేరవేసేందుకు నకిరేకల్ నియోజకవర్గంలో 29 రూట్లను అధికారులు గుర్తించారు. ఒక్కో రూట్‌కు గెజిటెడ్ హోదా కలిగిన ఒక సెక్టార్ అధికారిని, ఒక పోలీస్ సెక్టార్ అధికారిని నియమించారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల ఏర్పాట్లన్నీ సెక్టార్ అధికారుల ద్వారా జిల్లా ఎన్నికల అథారిటీ పర్యవేక్షిస్తున్నది. సెక్టార్ అధికారికి 16 రకాల ఎన్నికల పనులు అప్పగించారు. ఒక్కో అధికారి పరిధిలో 10 నుంచి 12 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. కాగా 29 రూట్లకు 35 మంది సెక్టార్ అధికారులను, 29 మంది పోలీసు సెక్టార్ అధికారులను నియమించారు.

### ఎన్నికల సహాయ కేంద్రం ఏర్పాటు

ఎన్నికల నియమావళి, సమస్యలు, సందేహాలు, ఉల్లంఘనలను ఇక్కడ అధికారి సంప్రదించి వివరాలు తెలుసుకొనవచ్చు. ఎన్నికల సహాయం కేంద్రం ఫోన్ నెంబర్ 91 8682 355321 కేటాయించారు.

### నేటి నుంచి నామినేషన్లు స్వీకరిస్తాం..

ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు నలుగురికి అనుమతి ఉంటుంది. సీవిజిల్ ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేస్తే అధికారులు అప్రమత్తమై 15 నుంచి 20 నిమిషాల వ్యవధిలో బాధ్యులపై చర్యలు తీసుకుంటారు. ఒక్కో అభ్యర్థి నాలుగు సెట్ల వరకు నామినేషన్ దాఖలు చేయొచ్చు. ఆన్‌లైన్‌లో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థి 9వ తేదీలోగా తమకు సమర్పించాలి. ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో నిఘా బృందాలు, స్టాటిక్ నిఘా బృందాలు నియోజకవర్గంలో నిరంతరం పర్యవేక్షిస్తుంటాయి.

–హేమంత్ కేశవ్ పాటిల్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి

## నేతి విద్యాసాగర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



విలేకరులతో మాట్లాడుతున్న వాజిద్

చిట్యాల, నవంబర్ 2 : దళిత ఎమ్మెల్యే అయిన చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేతి విద్యాసాగర్ వెంటనే చిరుమర్తి లింగయ్యకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మైనార్టీ విభాగం మండలాధ్యక్షుడు మహ్మద్ వాజిద్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ వంటి గొప్ప పదవిని నిర్వహించిన విద్యాసాగర్ స్థాయి మరిచి తప్పుడు మాటలు మాట్లాడటం తగదని, విమర్శలు హుందాగా ఉండాలే తప్ప దళిత ఎమ్మెల్యే అని తక్కువ చేసి మాట్లాడటం తగదన్నారు. ఇలాంటి వారికి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోయగూర నర్సింహ, వార్డు సభ్యుడు బుస్సు లింగస్వామి, ఎండీ గాలిబ్, బొడిగె సాయికుమార్, నమ్ముల అనిల్, పంతంగి ప్రణయ్, కాసర్ల అశ్విన్ పాల్గొన్నారు.

### చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి : చేతన్‌కుమార్

కేతేపల్లి : మండలంలోని ఇప్పలగూడెం గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంటల చేతన్ కుమార్ గురువారం పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఎం.వినోద్ కుమార్ పాల్గొన్నారు.

### నేడు శాలిగౌరారంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ప్రచారం

శాలిగౌరారం, నవంబర్ 2 : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రచారంలో పాల్గొననున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. రామగిరి, శాలిలింగోటం, అంబారిపేట, తుడిమిడి, చిత్తలూర్, వంగమర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. మండలంలోని కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని కోరారు.

### చిరుమర్తికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



నకిరేకల్: ఈదులూరు చిరుమర్తి లింగయ్యకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు, నారెగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.చిరుమర్తి లింగయ్యకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ్మ, గ్రామశాఖ అధ్యక్షులు ఇప్పలపల్లి శ్రీను, నాయకులు పెద్ది బాలనర్సయ్యగౌడ్, నకిరేకంటి నర్సింహ, పొన్నం అంజయ్య, చింత నాగార్జున, రాములు, కృష్ణయ్య

### ఎమ్మెల్యే చిరుమర్తి చొరవతోనే రోడ్లకు మోక్షం

నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

నకిరేకల్, నవంబర్ 2 : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చొరవతోనే నకిరేకల్ పట్టణంలోని రహదారులకు రాజయోగం సిద్ధించిందని మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నకిరేకల్ 18వ వార్డులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో దళితబంధు కోఆర్డినేటర్ దైద పరమేశ్, వార్డు ఇన్‌చార్జి దైద సుందర్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలి : డీఈఓ



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

చిట్యాల, నవంబర్ 2 : పదో తరగతిలో ఉత్తమ ఫలితాల కోసం ఉదయం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని డీఈఓ భిక్షపతి కోరారు. మండలంలోని వెల్మినేడు, పెద్దకాపర్తి ఉన్నత పాఠశాలలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రజ్ఞ తెలుసుకోవడానికి టెస్ట్ నిర్వహించాలని అప్పుడే వారిలో సృజనాత్మకత తెలుస్తుందన్నారు. 10వ తరగతి విద్యార్థుల నామినల్ రోల్స్ నేషనల్ ఐడీ ప్రకారమే తప్పిదాలు లేకుండా నమోదు చేయాలని, విద్యార్థుల హాజరు ప్రకారమే పరీక్ష రాయడానికి అవకాశం ఉంటుందని వివరించారు. హాజరు శాతం ఎక్కువగా ఉండేలా చూడాలని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

### 17న జిల్లాస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టుల ప్రదర్శన

రామగిరి, నవంబర్ 2: జిల్లా స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టుల ప్రదర్శన ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు డీఈఓ భిక్షపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో 6నుంచి 10వతరగతి చదివే విద్యార్థులు ఈనెల 13లోగా రిజిస్ట్రేషన్స్ చేసుకోవాలని కోరారు. వీటిలో 10 నుంచి 14సంవత్సరాల జూనియర్స్‌గా, 14 నుం చి 17 సంవత్సరాల వరకు సీనియర్లుగా పరిగణిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతిని సంప్రదించాలని కోరారు.